# పెషావర్ లో తీవ్రవాదుల దాడిపై ప్రధాన మంత్రి ఖండన

సెప్టెంబర్ 22, 2013

పెషావర్ చర్చ్ లో ఈ రోజు జరిగిన భయంకరమైన తీవ్రవాదుల ఆత్మహుతి దాడి గాఢంగా కలచివేసే తీవ్రవాద శక్తుల ఇంకొక దుశ్చర్య. ఈ మతిలేని హింస వల్ల పవిత్ర మైన ప్రార్ధన మందిరములో ఎంతో మంది అమాయకులైన భక్తుల ప్రాణాలు పోవడం మరింత బాధాకరం. ఇటువంటి అనాగరిక చర్యలు అన్నీ మతాల సిద్ధాంతాలకు విరుద్ధం. పెషావర్ లో జరిగిన ఈ తీవ్రవాద దాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ దాడిలో మృతి చెందిన వారి పరివారములకు మా యొక్క గాఢ సంతాపములు మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాము.

న్యూ ఢిల్లీ

సెప్టెంబర్ 22, 2013